INTER (TOSS) 305(T)

April / May 2023

# తెలుగు

## (TELUGU)

## మాదిరి ప్రశ్నాపత్రం

**సమయం: 3.00** గంటలు **గరిష్ఠ మార్కులు:** 100

---

**సూచనలు:** **1.** ఈ ప్రశ్నపత్రంలో ఐదు**(5)** విభాగాలు ఉన్నాయి.

**2.** ప్రతి విభాగంలోని ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయాలి.

**3.** జవాబులన్నీ సమాధాన పత్రంలోనే రాయాలి.

### విభాగం-1

I. **అవగాహన - ప్రతిస్పందన** (10 **మార్కులు**)

**1. కింది వాటిలో ఏదైనా ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** (1x5= 5 **మార్కులు**)

సిరిగలనాడు **.....................................** కరుణా పయోనిధీ!

**(లేదా)**

తన చుట్టున్ **.....................................** హేలాగతిన్

**2. కింది పేరాలు చదువండి. దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు 1,2 వాక్యాల్లో జవాబులు రాయండి.** (5x1=5 **మార్కులు**)

ప్రపంచం పంచభూతాత్మకం. ఆకాశం, భూమి, గాలి, అగ్ని, నీరు ఈ ఐదింటినీ పంచభూతాలంటారు. ఇందులో ఏ ఒక్కటీ లేకున్నా మానవజాతి ఆవిర్భవించేది కాదు. ఆ మాటకొస్తే మానవజాతే కాదు ఏ ప్రాణకోటి కూడా ఆవిర్భవించేది కాదు. భూమి తన లోపల నీటిని, శిలాజాలను, లోహాలను, నిక్షిప్తం చేసుకుంది. భూమి పై భాగంలో చెట్లు, నదులు, సముద్రాలు, కొండలు మొదలైనవి ఉన్నాయి. దీనినే మనం ప్రకృతిగా పిలుస్తున్నాం. ఈ ప్రకృతిలో భాగమే ప్రాణకోటి.

మనిషి మనుగడ అనేది ప్రకృతిపై ఆధారపడి ఉంది. అట్లాగే ప్రకృతి పరిరక్షణ కూడా మనిషి చేతిలో ఉన్నది. ప్రకృతిని రక్షిస్తే మనిషి మనుగడ కూడా సుఖంగా ఉంటుంది. కానీ మానవుడు ఆధునికత పేరుతో ప్రకృతిని నాశనం చేసి మానవ మనుగడకే ముప్పు తెస్తున్నాడు. మనిషి తన స్వార్థం కోసం అడవులను నరకడం, అరుదైన జంతువులను, పక్షులను చంపడం చేస్తున్నాడు. రసాయనిక ఎరువులను వాడుతూ, రసాయనిక వ్యర్థాలను భూమిలోకి వదులుతూ భూసారాన్ని క్షీణింపచేస్తున్నారు. మనిషి చేష్టల వల్ల వాతావరణంలో ఉండే నేల, నింగి, నీరు, గాలి మొదలైనవన్నీ కలుషితమై వాతావరణ కాలుష్యం ఏర్పడింది. ఈ కాలుష్యం వల్ల భూమిని అతినీలలోహిత కిరణాల నుండి కాపాడుతున్న ఓజోన్ పొరకు రంధ్రాలు పడి ప్రాణులకు హాని కలుగుతున్నది.

ఇట్లాగే మరికొంత కాలం కొనసాగితే జీవరాశి నశించి పోయే ప్రమాదమున్నది. కావున మానవులందరూ మేల్కొని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి. అందుకు తగిన చర్యలు చేపట్టాలి. విరివిగా మొక్కలు నాటాలి. చెట్లు పెంచాలి. వ్యవసాయంలో సేంద్రీయ ఎరువులను వినియోగించాలి. కాలుష్య కారకమైన వాటిని నియంత్రించాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి.

**ప్రశ్నలు**:

(అ) ఓజోన్ పొర దేనినుండి భూమిని కాపాడుతున్నది?

(ఆ) రసాయనిక ఎరువుల వాడకం వలన ఏం జరుగుతుంది?

ఇ) మనిషి మనుగడ దేనిపై ఆధారపడి ఉంది?

ఈ) వేటిని పంచభూతాలంటారు?

ఉ) 'మానవుని బాధ్యత' అని చెప్పదగినది.

## విభాగం-2

### II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (60 మార్కులు)

### A. స్వీయరచన (50 మార్కులు)

**అ) కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాల్లో జవాబులు రాయండి. (4x5=20 మార్కులు)**

**3.** "నీవు మనిషిగా కనిపించే రాక్షసుడివి" అని హరిశ్చంద్రునితో ఎందుకన్నాడు?

**4.** 'మంజీర' పాఠం రాసిన కవి గురించి తెలుపండి.

**5.** కొందరు మానస గురువును నమ్ముకొని గొప్పవాళ్లయినారు. మానస గురువు అంటే మీకేం అర్థమైందో తెలుపండి.

**6.** నేటి సమాజంలోని వార్తాపత్రికల తీరు తెన్నులపై మీ అభిప్రాయం తెలుపండి.

**ఆ) కింది ప్రశ్నలకు 20 నుండి 24 వాక్యాల్లో జవాబులు రాయండి. (3x10=30 మార్కులు)**

**7.** 'మానవ సంగీతం' కవిత జీవితాన్ని ఎలా చేసుకోవాలో నేర్పుతున్నది – ఎట్లాగో వివరిస్తూ రాయండి.

**(లేదా)**

'శతక పద్యాలు' పాఠం ఆధారంగా మనం అలవర్చుకోవాల్సిన మంచి లక్షణాలను వివరించండి.

**8.** 'ఆధునికత ఆదిమవాసుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకొస్తున్నది!' దీనితో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు? వివరించండి.

**(లేదా)**

నేటి కాలంలో ఉన్న ప్రచార, ప్రసార సాధనాలను తెలుపుతూ అవి సమాజంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతున్నాయో విశ్లేషిస్తూ రాయండి.

**9.** 'చిరుదీపం' కథలో నీకు నచ్చిన ఒక పాత్ర స్వభావాన్ని విశ్లేషించండి.

**(లేదా)**

'సియానీ సభలు' కథలో శ్రీనివాసాచార్యులు పాత్ర స్వభావాన్ని విశ్లేషిస్తూ రాయండి.

## విభాగం-3

B. **సృజనాత్మకత** (10 **మార్కులు**)

ఇ) **కింది** వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **(1x10=10** మార్కులు**)**

**10.** 'జాతీయ సమైక్యత' ఆవశ్యకతను తెలుపుతూ వ్యాసం రాయండి.

**(లేదా)**

గురు శిష్య సంబంధం ఎట్లుండాలో తెలిపేలా ఇద్దరి మిత్రుల మధ్య చర్చను 'సంభాషణ' రూపంలో రాయండి.

**(లేదా)**

వృత్తిపనివాళ్ళ నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ కవిత / గేయం రాయండి.

## విభాగం-4

III. **భాషాంశాలు**

A. **పదజాలం** (15 **మార్కులు**)

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.** (5x1=5 **మార్కులు**)

**11.** చెలామణి:

**12.** మారుమోగు:

**13.** అనివార్యం:

**14.** జీవనశైలి:

**15.** చిక్కుకొను:

**ఆ) కిందివాటికి సరైన జవాబును గుర్తించి, రాయండి.** (10x1= 10 **మార్కులు**)

**16.** బతుకమ్మ ఊరంతా కోలాహలముగా ఉన్నది. **(**గీత గీసిన పదానికి అర్థం**)** ( )

**A)** పూలదండ **B)** సందడి **C)** పొలం **D)** దేవాలయం

**17.** చీకట్లో నడువాలంటే నాకు బుగులైతది. 'బగులు' అర్థం ( )

**A)** సంతోషం **B)** ఇష్టం **C)** భయం **D)** పగలు

**18.** మా ఊరు అటవీ ప్రాంతం. అరణ్యంలో ఎన్నో జంతువులున్నాయి. ఆ అడవి ఎంతో బాగుంది. **(**ఈ వాక్యాలలో ఒకే అర్థానిచ్చే పదాలు ఏవి**?)** ( )

**A)** ఊరు, అటవి **B)** అరణ్యం, జంతువులు

**C)** ప్రాంతం, అడవి **D)** అడవి, అటవి, అరణ్యం

**19.** చంద్రుడు, శశాంకుడు అనే పర్యాయపదాలు గల పదం ( )

**A)** సోముడు **B)** రాముడు **C)** కృష్ణుడు **D)** భీముడు

**20.** హరి చెట్టు మీద నుండి దిగివచ్చి గుడిలోని వారిని దర్శించుకున్నది. 'హరి' పదానికున్న నానార్థాలు **(        )**

**A)** విష్ణువు, చెట్టు **B)** కోతి, చెట్టు **C)** కోతి, విష్ణువు **D)** మీద, దిగి

**21.** 'సమయం, చావు, నలుపు' అనే నానార్థాలు కలిగిన పదం **(        )**

**A)** కలము **B)** కాలము **C)** కరము **D)** కీరము

**22.** 'పక్షి'కి వికృతి **(        )**

**A)** పకిషి **B)** పకిచి **C)** పకి **D)** పక్కి

**23.** 'దమ్మ' కు ప్రకృతి **(        )**

**A)** దరమం **B)** ధైర్యం **C)** ధర్మం **D)** ధనం

**24.** 'సున్నం చేత నిర్మితమైనది'- అనే వ్యుత్పత్త్యర్థాన్ని కలిగిన పదం **(        )**

**A)** సున్నం **B)** గృహం **C)** తాంబూలం **D)** సౌధము

**23.** దైత్యులు – వ్యుత్పత్త్యర్థం **(        )**

**A)** దితి కుమారులు **B)** అదితి కుమారులు **C)** దాత కుమారులు **D)** ఏదీకాదు

## విభాగం-5

B) **వ్యాకరణాంశాలు** (15 **మార్కులు**)

**26.** భువనైక - ఇది ఏ సంధి? **(        )**

**A)** అత్వసంధి **B)** వృద్ధి సంధి **C)** సవర్ణదీర్ఘ సంధి **D)** గుణ సంధి

**27.** వేరొకడు విడదీసి రాస్తే **(        )**

**A)** వేర + వకడు **B)** వేరి + ఒకడు **C)** వేరు + ఒకడు **D)** వేర + ఒకడు

**28.** ఐ, ఔ లను - అంటారు **(        )**

**A)** అత్తులు **B)** హల్లులు **C)** వృద్ధులు **D)** గుణములు

**24.** కింది వాటిలో అత్వసంధికి ఉదాహరణ కానిది **(        )**

**A)** రాజయ్య **B)** వంటిల్లు **C)** ఇంకొకరు **D)** శతాబ్దాలు

**30.** మృగాక్షి - ఏ సమాసం? **(        )**

**A)** ద్వంద్వము **B)** ద్విగు **C)** బహువ్రీహి **D)** రూపక

**31.** జ్ఞానజ్యోతి - విగ్రహవాక్యం **(        )**

**A)** జ్ఞానము, జ్యోతి **B)** జ్ఞానమనెడి జ్యోతి **C)** జ్ఞానము కలిగిన జ్యోతి **D)** జ్యోతి యొక్క జ్ఞానం

**32.** ఉభయద ప్రాధాన్యత కలిగినది **(        )**

**A)** ద్వంద్యము **B)** బహువ్రీహి **C)** రూపక **D)** ద్విగు

**33.** కింది వాటిలో ద్విగు సమాసం కానిది ( )

**A)** త్రినేత్రుడు **B)** రెండు రోజులు **C)** వంద సంవత్సరాలు **D)** త్రిమూర్తులు

**34.** ఉన్నదానిని ఎక్కువ చేసి చెప్పడాన్ని ఏ అలంకారం అంటారు? ( )

**A)** స్వభావోక్తి **B)** అతిశయోక్తి **C)** అంత్యానుప్రాస **D)** ఛేకాను ప్రాసం

**35.** కిందివాటిలో 'ఛేకానుప్రాస' అలంకారం కలది ( )

**A)** వర్ష వర్షంలో తడుస్తున్నది **B)** చార్మినారు ఆకాశాన్ని తాకుతున్నది

**C)** పరుగెత్తుతూ వచ్చిన రవి ఆయాసపడుతూ, ఒళ్ళంతా చెమటతో ఉన్నాడు

**D)** కమల అందంగా, ముదిపెంగా, చక్కగా నవ్వింది

**36.** అంత్యానుప్రాస లక్షణం ( )

**A)** పాదంలో, పదంలో, వాక్యాల చివరలో ఒకే అక్షరం పునరుక్తం కావడం

**B)** విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడం

**C)** హల్లుల జంట అర్థ భేదంతో అవ్యవధానంగా రావడం

**D)** ఏదీకాదు

**37.** వాటిలో 'స' గణము. ( )

**A)** విషము **B)** బంగారం **C)** రత్నము **D)** సూర్యుడు

**38.** 'రాజసం' ఏదానికి గురు లఘువులు గుర్తిస్తే ( )

**A)** III **B)** UIU **C)** UUU **D)** UII

**39.** చంపకమాల గణాలు ( )

**A)** భ, ర, న, భ, భ, ర, వ **B)** న, జ, భ, జ, జ, ర **C)** మ, భ, జ, స, య, ర **D)** న, మ, త, ర, వ

**40.** ఉత్పలమాల పద్యంలో యతిస్థానం ( )

**A) 12** **B) 13** **C) 11** **D) 10**